**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది : 7 మే, 2022.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,**

గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– ఆర్.రాఘవేంద్ర,** సిపిఐ(యం) రాష్ట్ర కార్యాలయం తరపున

**విషయం : పార్వతీపురం మన్యం జిల్లాలో ఏనుగులను తరలించాలని కోరుతూ...**

**అయ్యా!**

పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గంలో పంటలను ధ్వంసం చేస్తూ, మనుషులు, పశువుల ప్రాణాలకు హాని చేస్తున్న ఏనుగులను తరలించాలని, బాధితులకు తగు నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నాను.

మొదటిసారి 2000 సంవత్సరంలో ఈ ప్రాంతానికి ఏనుగులు వచ్చాయి. అప్పటి ప్రభుత్వం "ఆపరేషన్ గజ" అని పెట్టి వాటిని ఒరిస్సావైపు తరలించింది. అయితే మరలా 2018 వసంవత్సరం సెప్టెంబర్‌లో ఎనిమిది ఏనుగులు ఒరిస్సా రాష్ట్రం నుండి శ్రీకాకుళం జిల్లా మీదుగా కురుపాం, గుమ్మలక్షింపురం, జియ్యమ్మవలస, గరుగుబిల్లి, కొమరాడ, పార్వతీపురం మండలంలో కొన్ని గ్రామాలకు వచ్చాయి. ప్రధానంగా కొమరాడ, గరుగుబిల్లి మండలాల్లో 40 గ్రామాల వరకు ఏనుగుల బీభత్సం వలన నష్టం జరిగింది. ఆయా మండలాల్లో గల కొన్ని గ్రామాల్లో ఇప్పటికీ ఏనుగులు 7 మంది మనుషులను చంపడం జరిగింది. ఇప్పటివరకు పంటనష్టం 3 కోట్ల రూపాయలకుపైగా జరిగింది. ముఖ్యంగా ఏనుగుల వల్ల వరి, మొక్కజొన్న, పత్తి, బొప్పాయి, చెరకు, జామి, టమాటా వంటి పంటలకు నష్టం జరుగుతున్నది.

ఇప్పటికీ 6 ఏనుగులు ఉన్నాయి. ఇవే కొమరాడ, గరుగుబిల్లి మండలాలలో తోటపల్లి రిజర్వాయర్ నీరు ఉండటంతో ఇక్కడే తిరుగుతున్నాయి. ఈ ప్రాంత ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మే 4వ తేదీన నేను ఆ ప్రాంతంలో పర్యటించినప్పుడు వివిధ గ్రామాల్లో ప్రజలు ఈ సమస్యను నా దృష్టికి తీసుకువచ్చారు. గత నాలుగు సంవత్సరాలుగా ఈ సమస్య అపరిష్కృతంగా ఉండడంతో స్థానిక ప్రజలు, రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. వారు ఎన్నోమార్లు మంత్రులు, అధికారులకు విజ్ఞప్తి చేసుకున్నా ఫలితం కనిపించలేదు.

ఈ విషయంలో మీరు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏనుగులను తరలించేందుకు తగిన చర్యలు చేపట్టాలని, ప్రజల ప్రాణాలు, పంటలను కాపాడాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి